మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 210
పేజీలు : 3

శుక్రవారం 26.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365


## రిజిస్ట్రేషన్లకు...
# ఏజెంట్లదే రాజ్యం




- రూల్స్‌కు విరుద్ధంగా వసూళ్ల పర్వం
- అడిగిన కాసులు ముట్టచెబితే- ఫైలు ముందుకు



**టి మీడియా, ఫిబ్రవరి 26, హైదరాబాద్ బ్యూరో :** రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం తగ్గించి, కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా సర్కార్ వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొత్త విధానంపై అవగాహన కల్పిస్తూ, సలహాలిచ్చేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలుకు నోచుకోవట్లేదు. దీంతో కొనుగోలుదారులకు వచ్చిన ఓటీపీని దస్తావేజు లేఖరులకు చెప్పి వారి ద్వారానే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

### ఆచరణ లోపాలతో ప్రజలకు తప్పని తిప్పలు

రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు సర్కార్ ఓ అడుగు ముందుకేసింది. కానీ ఆచరణలో లోపాలతో వినియోగదారులకు తిప్పలు తప్పట్లేదు. ఓటీపీ విధానంతో కొనుగోలుదారులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ప్రభుత్వం సౌలభ్యం కల్పించింది. ఇదంతా బాగానే ఉన్నా, నల్గొండ జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఎక్కడా కనిపించట్లేదు. కాస్త చదువుకున్న వారైనా నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేస్తే పని పూర్తయ్యే పరిస్థితులు లేవు. సొంతంగా వెళ్తే ఫలానా దస్త్రాలు లేవు, అవి కావాలి, ఇవి కావాలి అంటూ అధికారులు కొర్రీలు పెట్టడం సాధారణమైంది. దస్తావేజు లేఖరులు, వారి ఏజెంట్లు, దళారులు అడిగిన కాసులు ముట్టచెబితేనే ఫైలు ముందుకు కదులుతోంది.

తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యవర్తులను ఆశ్రయించి స్థిరాస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తోంది.


### రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా

రిజిస్ట్రేషన్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఇందులో కొనుగోలుదారు, అమ్మకందారు వివరాలు, భూమి వివరాలు పొందుపరచాలి. తర్వాత ఆ దస్తావేజులు సబ్ రిజిస్ట్రార్ వద్ద పరిశీలన, కంప్యూటరీకరణ, చెక్ లిస్టు ప్రక్రియకు వెళ్తాయి. మళ్లీ సబ్ రిజిస్ట్రార్ వద్దకు రాగానే ఆయన తన వేలిముద్ర ద్వారా లాగిన్ చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు. ఫొటోలు దిగడం, వేలిముద్రలు వేయడం వంటి పనులు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటన్నిటిపై సరిగ్గా అవగాహన కల్పించే వాళ్లు లేకపోవడంతో చాలా మంది ప్రైవేటుగా రైటర్ల వద్దకు వెళ్లి, అక్కడే డాక్యుమెంటేషన్ చేయిస్తున్నారు. వారు అన్నీ కలిపి ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాదుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

### అవగాహన కల్పిస్తే మేలు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఓటీపీ విధానంతో ఆన్‌లైన్‌లో దస్తావేజులను ఉపయోగించుకునే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. చివరకు తమ దస్తావేజు సరిగా ఉండాలంటే ప్రైవేటు రైటర్ల వద్దకే వెళ్లాలని సబ్ రిజిస్ట్రార్ సిబ్బందే పంపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత డాక్యుమెంట్‌కు ఇంత అని పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఓటీపీ విధానంపై అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

## అనుసంధానంతో నీటి సమస్యలు తగ్గుతాయి



### సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఫిబ్రవరి 26, అమరావతి :** గంగా-కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని సీఎం చంద్రబాబు చెప్పారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడుతూ ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుందని గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని తెలిపారు. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది అని అన్నారు.నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా టీడీపీ హయాంలోనే జరిగాయని ఇంకా పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చామని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశా, తానే పూర్తి చేస్తున్నానని స్పష్టం చేశారు. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటున్నారని గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు.

### కాళేశ్వరంకు మేం అభ్యంతరం చెప్పలేదు

పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని అందుకు మేం అభ్యంతరం చెప్పలేదని తెలిపారు. ఆ ప్రాజెక్టు వల్ల తెలుగు రాష్ట్రాలకు లాభమని చెప్పారు. పోలవరం డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే గుర్తించలేని పరిస్థితి గత పాలకులదని విమర్శించారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు 53 రోజులు పాటు జైల్లో పెట్టారని రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నానని సీఎం తెలిపారు.కావేరిపై 2 రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశామని నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావని సీఎం చంద్రబాబు అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదని భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తు న్నానని వివరించారు. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లేనని అన్నారు. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పంతో ఉన్నామని అలానే రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

## విమాన ప్రమాదంపై
# సమగ్ర దర్యాప్తు చేయాలి
### వేలాది మందితో ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఆందోళన



**టీ మీడియా ,ఫిబ్రవరి 26,బారామతి :** మహారాష్ట్రలోని బారామతిలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు చెందిన విమాన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే రోహిత్ పవార్ భారీ స్థాయిలో ఆందోళనకు దిగారు. వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆయన బారామతి తాలూకా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పట్టుబట్టారు.

### ఎందుకు ప్రయాణానికి అనుమతిచ్చారు?

ఇప్పటికే ఘటనపై గత కొన్ని రోజులుగా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయని, ప్రమాదానికి అసలు కారణాలేంటో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రోహిత్ పవార్ స్పష్టం చేశారు. వీఎస్ఆర్ కంపెనీ నిర్వహణలో నడిచిన విమానం సాంకేతిక లోపాలతో ఉండగా ఎందుకు ప్రయాణానికి అనుమతిచ్చారని ఆయన ప్రశ్నించారు.

### పోలీసులు భారీ బందోబస్తు

పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఉదయం నుంచే భారీగా ప్రజలు గుమికూడారు. అజిత్ దాదా అమర్ రహే, దోషులపై చర్యలు తీసుకోండి, పూర్తి దర్యాప్తు చేయాలి అంటూ నినాదాలతో ప్రాంతం మారుమోగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే సమయంలో రోహిత్ పవార్ మీడియాతో మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఇటీవల విడుదల చేసిన నివేదికలో వీఎస్ఆర్ కంపెనీ పలు నిబంధనలు పాటించలేదని తేలిందన్నారు. మిగిలిన విమానాలను గ్రౌండ్ చేసిన తర్వాత కూడా లోపాలున్న విమానాన్ని అజిత్ పవార్ ప్రయాణానికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. విమానానికి ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### బాధ్యత తెలిసినా కూడా!

అలాగే ఫ్లైట్ ప్లానింగ్ బాధ్యత వహించిన ఏరో కంపెనీ వాతావరణం క్లియర్‌గా ఉందని తెలిపిందని, అయితే ప్రమాదం ఎలా జరిగిందో విచారణలో తేలాలన్నారు. బాధ్యత తెలిసినా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, సంబంధిత వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇప్పటికే ముంబయిలోని మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసామని, కానీ కేసు నమోదు కాలేదని తెలిపారు.

### సాంకేతిక విచారణ వేగవంతం

చట్ట ప్రకారం జీరో ఎఫ్ఐఆర్ ఎక్కడైనా నమోదు చేయవచ్చని, సుప్రీంకోర్టు తీర్పులు కూడా ప్రజలకు ఆ హక్కు ఇచ్చాయని గుర్తు చేశారు. అందుకే నేరుగా బారామతిలో కేసు నమోదు చేయించేందుకు వచ్చామని చెప్పారు. సందర్భంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ), డీజీసీఏ నివేదికలు కీలకమని పార్టీ నేతలు పేర్కొన్నారు. బ్లాక్ బాక్స్ సురక్షితంగా ఉందని అధికారికంగా ధ్రువీకరించడంతో సాంకేతిక విచారణ వేగవంతం కావాలని కోరారు. వాస్తవాలు బయటపడే వరకు గందరగోళం సృష్టించకూడదని కూడా అన్నారు.

### రోహిత్ పవార్? డిమాండ్?కు మద్దతు

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం) నాయకులు కూడా రోహిత్ పవార్ డిమాండ్‌కు మద్దతు తెలిపారు. అవసరమైతే సీబీఐ దర్యాప్తు జరిపించాలని, బాధ్యులెవ్వరైనా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. ఇది రాజకీయ అంశం కాదని, న్యాయం కోసం చేస్తున్న పోరాటమని తెలిపారు. ఏదేమైనా అజిత్ పవార్ విమాన ప్రమాదంపై దర్యాప్తు ఇప్పుడు ఉద్యమంగా మారింది. రోహిత్ పవార్ నేతృత్వంలో సాగుతున్న ఈ ఆందోళన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. పోలీసుల తదుపరి చర్యలపై అందరి దృష్టి నెలకొంది.

## అందుబాటులోకి తొలి హైటెక్ హైవే

- హైదరాబాద్ - విశాఖకు తగ్గనున్న దూరం



**టి మీడియా, ఫిబ్రవరి 26, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్? రాష్ట్రాలను కలుపుతూ ఖమ్మం-దేవరపల్లి ప్రాంతాల మధ్య నిర్మించిన మొదటి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్?ఫీల్డ్? రహదారి త్వరలో అందుబాటులోకి రానుంది. సోలార్ ప్యానెళ్లు, సీసీ కెమెరాలు, ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్స్, క్యూఆర్? కోడ్? లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాలుగు వరుసలుగా ఇది రూపొందుతుంది. ప్రయాణించిన దూరానికి మాత్రమే టోల్? ఫీజు వసూళ్లు, పరిమిత సంఖ్యలో ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలతో పాటు పలు ఇతర ప్రయోజనాలున్నాయి. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో యాక్సెస్? కంట్రోల్? గ్రీన్?ఫీల్డ్ రహదారి ఒక్కటంటే ఒక్కటీ లేదు. అందుబాటులోకి వస్తే ఇదే మొదటిది అవుతుంది. ఈ రహదారిని మే నెలలో ప్రారంభించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

### 56 కిమీ దూరం తగ్గినట్లే

రెండు తెలుగు ర్షష్ట్రాల్లో పలు గ్రీన్ ?ఫీల్డ్ జాతీయ రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే వీటిలో మొదటిదైన ఖమ్మం జిల్లా నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు 162.04 కిలోమీటర్ల పొడవున చేపట్టిన రహదారి మరికొద్ది రోజుల్లో అందుబాటులోకి రానున్నట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగరం నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే సూర్యాపేట, విజయవాడ ప్రాంతాల మీదుగా 676 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అదే కొత్త రోడ్డు మార్గంలో వెళితే 56 కి.మీ తగ్గనుంది. ఖమ్మం సమీపంలోని తల్లంపాడు నుంచి ఏపీలోని ఏలూరు, తూర్పుగోదావరి మీదుగా దేవరపల్లి వరకు ఈ రోడ్డు నిర్మితమైంది. దీనికి ఎన్?హెచ్?-365 బీజీ నంబర్?ను కేటాయించినట్లుగా తెలిసింది.

### రూ.4,451.87 కోట్ల ఖర్చుతో

ఖమ్మం-దేవరపల్లి రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.4,451.87 కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ప్యాకేజీ-1లో ఒక బ్రిడ్జ్, ఆర్వోబీ చివరి దశలో ఉన్నాయి. మిగిలిన పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ రూట్?లో 10 పెద్ద బ్రిడ్జ్?లు, 49 చిన్నవి, 295 కల్వర్టులు, 98 అండర్? పాస్?లు, ఒక ఆర్వోబీని నిర్మించారు. ఖమ్మం జిల్లాలోని వందనం గ్రామం వద్ద ఈ రహదారి నాగ్?పూర్-అమరావతి హైవేకు కలిసే విధంగా అనుసంధాన మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణంలో రామగుండం ఎన్టీపీసీ నుంచి ఫ్లైయాస్? తెచ్చి వినియోగించారు. కర్బన ఉద్గారాల నివారణ కోసం ఉపయోగించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల ఆధారంగా ఈ రోడ్డుపై ప్రయాణించిన దూరానికి మాత్రమే వాహనదారుల నుంచి టోల్?ట్యాక్స్?ను వసూలు చేస్తారు. భారతమాల పరియోజన కార్యక్రమం కింద దీనిని చేపడుతున్నారు. దీనిని రెండు, మూడు మాసాల్లోగా అందుబాటులోకి తీసుకొస్తామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసర్ శివశంకర్ వివరించారు.

### రూల్స్ బ్రేక్ చేస్తే

ఈ రహదారిపై ఐదు ప్రాంతాల్లో అడ్వాన్స్?డ్? ట్రాఫిక్ మేనేజ్?మెంట్ వ్యవస్థ (ఏటీఎంఎస్?)ను ఏర్పాటు చేయనున్నారు. వాహనదారులు అతి వేగంతో వాహనం నడపినా, ఎక్కడ ప్రమాదం జరిగినా, సీటు బెల్టు పెట్టుకోకున్నా, రాంగ్ ?రూట్?లో వచ్చినా ఏటీఎంఎస్?కు సమాచారం అందుతుంది. వెంటనే హైవే అధికారులు అప్రమత్తమై చర్యలు చేపడతారు. రూల్స్?ను అతిక్రమించిన వారికి జరిమానా, చలాన్లు పంపిస్తారు. ఏటీఎంఎస్? ద్వారా వాతావరణ సమాచారం కూడా తెలుసుకోవచ్చు.

### సేద తీరే సౌకర్యాలు

ప్రతి 50 కిలోమీటర్లకు రహదారికి ఇరు వైపులా ఐదేసి ఎకరాల్లో ప్రయాణికులు సేదతీరేందుకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇందులో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్ రూమ్స్ లాంటివి ఏర్పాటవ్వనున్నాయి. రహదారిపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ బోర్డులను స్కాన్ చేయడం ద్వారా మీరు ఏ ప్రాంతంలో ఉన్నారు? దగ్గరలోని పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంకులు తదితర వివరాలు తెలుసుకోవచ్చు.

సీసీ కెమెరాలు, సోలార్ లైట్లు

ప్రస్తుత నేషనల్? హైవేల్లో ప్రధాన కూడళ్లు, ప్రత్యేక ప్రాంతాల్లోనే సీసీ కెమెరాలుండగా, కొత్త రహదారిపై ప్రతి రెండు కిలోమీటర్లకు ఒకటి ఏర్పాటు చేశారు. ఇది 360 డిగ్రీల కోణంలో ప్రభావవంతంగా, రోడ్డుకు రెండు వైపులా కి.మీ మేర దృశ్యాలను రికార్డు చేస్తుంది. రహదారిపై సోలార్ ఆధారిత లైట్లను ఏర్పాటు చేశారు. లైటింగ్ స్తంభాలకు అమర్చిన బ్యాటరీలో 12 గంటల పాటు బ్యాకప్ సౌలభ్యం ఉంటుంది. సాయంత్రమయ్యేసరికి ఆటోమెటిక్?గా విద్యుత్ బల్బులు వెలుగుతాయి.

### అత్యవసర సమయంలో తెరిచేందుకు

సాధారణ నేషనల్ హైవేలా కాకుండా కొత్త రహదారిపై కేవలం 9 చోట్ల మాత్రమే ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు ఉంటాయి. అంటే సుమారు 18 కి.మీ ఒకటి ఉంది. ప్రమాదాలు, అత్యవసర సందర్భాల్లో బాధితులను తరలించేందుకు ప్రతి 5 కిలో మీటర్లకు ఒక ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్‌ను ఏర్పాటు చేశారు.

# ఒకప్పుడు ఫేమస్ లాయర్..

## ఇప్పుడు రాజన్న గుడి మెట్లపైనే జీవనం



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వేములవాడ:**
ఒకప్పుడు ఫేమస్ లాయర్.. కానీ ఆయన జీవితాన్ని కరోనా కుదిపేసింది. కరోనా తర్వాత కేసులు తగ్గిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. దీనికితోడు సంతానం లేదనే దిగులు! వీటన్నింటితో మానసికంగా కుంగిపోయిన ఆయన.. కట్టుకున్న భార్యతో కలిసి వేములవాడ రాజన్న చెంతకు చేరాడు. అక్కడే గుడి మెట్ల మీద భిక్షమెత్తుకుంటూ జీవితాన్ని సాగిస్తున్నాడు. ఇటీవల సిరిసిల్ల కలెక్టర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేసిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చే సమయంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కాసర్ల జలంధర్ రెడ్డి ఎల్ఎల్‌బీ పూర్తి చేశాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం విలాసాగర్‌కు చెందిన శిరీషతో 2006లో వివాహం జరిగింది. ఆ తర్వాత కరీంనగర్‌లో జలంధర్ రెడ్డి అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తూ, అద్దె ఇంట్లో కాపురం పెట్టాడు. 2019 వరకు వీరి జీవితం సాఫీగా సాగింది. కరోనా తర్వాత వీరి జీవితం తలకిందులయ్యింది. ప్రాక్టీస్ పూర్తిగా దెబ్బతినడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. దీనికితోడు శిరీష అనారోగ్యం బారిన పడింది. ఎన్ని ఆస్పత్రుల చుట్టూ తిరిగినా నయం కాలేదు. పైగా సంతానం కూడా లేకపోవడంతో ఈ దంపతులు జీవితంపై విరక్తి చెందారు. ఈ క్రమంలోనే అన్నింటినీ వదిలేసి రెండేళ్ల క్రితం శిరీష వేములవాడకు వచ్చేసింది. ఆమెను వెతుక్కుంటూ జలంధర్ కూడా వేములవాడకు వచ్చేశారు. ఇద్దరూ కలిసి రాజన్న ఆలయ పరిసరాల్లో ఉంటూ కాలం గడుపుతున్నారు. గుడి మెట్లను శుభ్రం చేసుకుంటూ.. భక్తులు ఇచ్చిన వాటితో కడుపు నింపుకుంటున్నారు. ఇప్పటివరకు తాము ఎవరిని భిక్షం అడగలేదని.. రాజన్న దర్శనానికి వచ్చిన భక్తులు ఎవరైనా కానుకలు ఇస్తే తీసుకుంటామని.. లేకపోతే ఏదైనా పనిచేసుకుంటామని కాసర్ల జలంధర్ తెలిపారు. భిక్షాటన చేసేవాళ్లతో పాటే అధికారులను తమకు కూడా అనాథాశ్రమానికి తీసుకెళ్లారని.. కానీ అక్కడ ఉండటం ఇష్టం లేక మళ్లీ గుడి మెట్ల దగ్గరికే వచ్చేశామని జలంధర్ తెలిపారు. ప్రభుత్వం ఏదైనా ఉపాధి చూపిస్తే రాజన్న గుడి మెట్లను వదిలేసి పనిచేసుకుంటామని పేర్కొన్నారు.

# సిబ్బందికి బయో మెట్రిక్ హాజరు పెట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎంసిహెచ్లలో రోగులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) ఎంసిహెచ్ లను సందర్శించి వాటి పరిధిలో నిర్మాణంలో ఉన్న పలు విభాగాలను పరిశీలించారు. జీజీహెచ్ ప్రాంగణంలో సదరం శిబిరం నిర్వహణ కోసం నిర్మిస్తున్న భవన పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ నూతన సదరం క్యాంప్ భవనాన్ని మోడల్ భవనంగా తీర్చిదిద్దాలని అందుకు తగ్గట్టుగా అక్కడికి వచ్చే వికలాంగులకు తగ్గ ఏర్పాట్లు చేయాలని, మంచి వైద్య సౌకర్యాలతో పాటు మౌలిక వసతులు కూడా కల్పించాలని ఆదేశించారు. చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. నూతన హాస్టల్ భవనంలో విద్యార్థులకు కల్పించే సదుపాయాలను పరిశీలించారు. మార్చి 10వ తేదీ కల్లా భవనాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చివరి దశలో ఉన్న నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ మల్లికార్జున్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కలెక్టర్‌గా ప్రతిమ సింగ్ బాధ్యతల స్వీకరణ



**టీ మీడియా, ఫిబ్రవరి26,మెదక్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతిమ సింగ్ గురువారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా, రంగారెడ్డి జిల్లా నుండి ఆమె మెదక్‌కు బదిలీపై వచ్చారు. అధికారుల ఘన స్వాగతంబాధ్యతలు స్వీకరించిన అనంతరం అదనపు కలెక్టర్ నాగేష్, డీఆర్వో మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ అదనపు కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో, జిల్లా భౌగోళిక పరిస్థితులు మరియు పరిపాలనపై ఆమెకు పూర్తి అవగాహన ఉంది. అభివృద్ధికి ప్రాధాన్యంఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే తన ప్రాధాన్యతని, జిల్లా అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆమె పేర్కొన్నారు.

# ఘాట్ రోడ్డుపై ప్రమాదం

- ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**టీ మీడియా, ఫిబ్రవరి 26, తిరుమల :**
తిరుమల ఘాట్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఓ ద్విచక్రవాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మొదటి ఘాట్ రోడ్డులోని అత్యంత ప్రమాదకరమైన మలుపుల్లో ఒకటైన 30వ మలుపు వద్ద ఈ ఘటన జరిగింది. తమిళనాడులోని అరక్కోణం తాలుకా మిట్టపిట్టై గ్రామానికి చెందిన నటరాజన్, మునిరత్నం శ్రీవారి దర్శనం కోసం బైక్‌పై తిరుమలకు వచ్చారు. దర్శనం అనంతరం తిరిగి వెళ్తుండగా మొదటి ఘాట్ రోడ్డులోని 30వ మలుపు వద్ద వారి వాహనం అదుపుతప్పింది. అతి వేగంగా వెళ్తున్న బైక్ నేరుగా రోడ్డు పక్కన ఉన్న పిట్టగోడను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు ఎగిరిపడ్డారు. ఈ ఘటనలో తీవ్ర రక్తస్రావంజరగడంతో నటరాజన్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. యాక్సిడెంట్‌ను గమనించిన ఇతర భక్తులు వెంటనే టీటీడీ భద్రతా సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. తీవ్రంగా గాయపడిన మునిరత్నం అనే వ్యక్తిని అంబులెన్స్‌లో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు.

# బాలసాహితివేత్త అభినందనలు



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**
బాల సాహిత్యవేత్త కిరణ్ కుమార్ తను విద్యార్థుల చేత రచనలు చేయిస్తు విద్యార్థులను తెలుగు భాషా అభివృద్ధికి కృషి చేస్తున్న కిరణ్ కుమార్ ని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అభినందించారు. తను విద్యార్థులు చేత కవితలు, కథలు రాయించి పుస్తకం రూపంలో తీసుకుని రావటం అభినందించదగ్గ విషయం అన్నారు. బాలసాహిత్య పుస్తకాలు ఫ్లయింగ్ పక్షులు , యంగ్‌హార్ట్స్,పుస్తకాల ను సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ కు అందచేశారు. తెలుగు భాషా అభివృద్ధికి బాల కవులను రచయిత లను కిరణ్ కుమార్ గారు ప్రోత్సహిస్తున్నరు.అన్నారు. మాతృ భాషా అభివృద్ధికోసం ప్రాథమిక పాఠశాల వరకు మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని విద్యార్థిల లో మాతృభాషా పట్ల ఆశక్తి పెంపొందించడానికీ కవులు, రచనలు కృషి చేయాలన్నారు.

# ఎస్ఐ వివాహ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ వైస్ చైర్మన్



**టీ మీడియా,ఫిబ్రవరి 26,పెబ్బేరు :**
మరికల్‌లో జరిగిన పెబ్బేరు పట్టణ ఎస్ ఐ దివ్య రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో జానంపేట మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు 'కళ్యాణ' కానుక

- చెక్కు పంపిణీ చేసిన తహసీల్దార్, సర్పంచ్



**టీ మీడియా ,ఫిబ్రవరి 26,నేలకొండపల్లి :**
ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న 'కళ్యాణ లక్ష్మి' పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

**భరోసా కల్పిస్తున్నాం**

ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్



**టీ మీడియా ,ఫిబ్రవరి 26,పెబ్బేరు :**
పెబ్బేరు మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డుకు చెందిన తిరుపతయ్య రాజేశ్వరి కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ తాటికొండ కృష్ణ ఎల్లారెడ్డి బుర్రమోని రాములు యాదవ్ వినయ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని దుర్మరణం

- మరొకరికి గాయాలు




**టీ మీడియా, ఫిబ్రవరి 26, బాపట్ల :**
ఏపీలోని బాపట్ల జిల్లా చీరాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందారు. విజయనగర్ కాలనీ వద్ద హైవేపై ఆగి ఉన్న లారీని స్కూటీ ఢీ కొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న బీటెక్ విద్యార్థిని సహస్ర(20) మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి . గాయపడిన యువకుడిని గుంటూరు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ వాసి అయిన సహస్ర గుంటూరులోని ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతుంది.

# సెల్‌ఫోన్ రికవరీ.. బాధితుడికి అందజేత



**టీ మీడియా ఫిబ్రవరి 26, టేక్మాల్ ప్రతినిధి:**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని పోలీసులు మరోసారి విజయం సాధించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పోగొట్టుకున్న ఫోనునుబాధితుడికి, పోలీసులు ఆ ఫోన్‌ను ట్రేస్ చేసి తిరిగి అందజేశారు.మండల పరిధిలోని ఒక వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా, వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడు అందించిన ఐ ఎం ఈ ఐ నంబర్ ఆధారంగా, పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను ఉపయోగించి ఫోన్ ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సాంకేతిక సహాయంతో ఫోన్ ఎక్కడ ఉందో ట్రేస్ చేసిన పోలీసులు, దానిని స్వాధీనం చేసుకున్నారు. అసలు యజమానికి దానిని అప్పగించారు.

# వేధింపులకు గురైతే భయపడొద్దు




**టీ మీడియా ఫిబ్రవరి 26, టేక్మాల్ ప్రతినిధి:**
మహిళల విద్యార్థినుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో ఈవ్ టీజింగ్ , మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ధైర్యంగా ఫిర్యాదు చేయండి కళాశాలకు వచ్చే సమయంలో కానీ, బయట కానీ ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే విద్యార్థినులు భయపడకూడదని పోలీసులు సూచించారు. మౌనంగా భరించడం వల్ల అరాచకాలు పెరుగుతాయని, వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. అందుబాటులో రక్షణ వ్యవస్థలు అత్యవసర సమయంలో 100 నంబర్‌కు డయల్ చేయాలని లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. మహిళా రక్షణ కోసం ఉన్న నిర్భయ చట్టం మైనర్ల రక్షణ కోసం ఉన్న పోక్సో చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ చట్టాల కింద కేసు నమోదైతే కఠిన శిక్షలతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, పాస్‌పోర్టులకు అనర్హులవుతారని హెచ్చరించారు. విద్యాసంస్థల వద్ద, బస్టాండ్ల సమీపంలో పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది ,పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# తాగుబోతు సన్నాసులారా జాగ్రత్త

- బిఆర్ఎస్ ప్రతినిధి వాకిటి శ్రీధర్



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలో గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ అరే సన్నాసులారా మాజీ మంత్రి అడిగేది కూడా అదేరా వెధవలారా,అవినీతి ,అరాచకం ,దోపిడి ,జైలుకు పంపుతాం అన్నారు. వెంట్రుక కూడా పీకలేదు బట్ట కాల్చి మీద వేయడం రాజకీయాలకు మంచిది కాదు అని మాజీ మంత్రి అంటున్నారు. అరే వెధవా ఎన్నికలో మీ ఎం.ఎల్.ఏ సాగించిన ధన ప్రవాహం గూర్చి మీకు తెలుసరా ఎంగిలి మెతుకులు ఏర్కతినే వెదవలారా. ఈ మూడు ఎన్నికల్లో మాజీ మంత్రి ఒక్కటంటే ఒక్క సింగిల్ పైసా ఖర్చుపెట్టకున్నా మీ సింగారాన్ని ప్రజలు చూడలేక 50శాతం గ్రామ పంచాయతీలు బి.ఆర్.ఎస్ కి ఇచ్చారు. తెలుసుకొని మాట్లాడండి. 17శాతం ఓట్లు కోల్పోయి కాంగ్రెస్ పార్టీ చతికల పడ్డది. సిగ్గు శరం లేని వెధవలారా మీరు వెళ్ళి మీ ఎమ్మెల్యే ను అడగండి మీరు చేసిన ఆరోపణలు రోజు మేము చేస్తున్నాం .ఇప్పటివరకు మీరు మీకు నిద్రలేని రాత్రులే. అరే మీకు స్క్రిప్టు ఇస్తున్న మేధావి ఎవడో కానీ మేఘారెడ్డిని నిండా ముంచడానికి వచ్చినట్లు ఉంది. ఆరోపణలు నిజమని నిరూపించి మాట్లాడండి. లేకుంటే అన్ని మూసుకొని కూర్చోండి. లేకుంటే మీ ఇద్దరికి ఉంటదిరా దబిడి దిబుడే అన్నారు.

# ఏఈని సన్మానించిన గ్రామ సర్పంచ్ రైతులు



**టీ మీడియా ,ఫిబ్రవరి 26,పెబ్బేరు :**
గురువారం పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి సబ్ స్టేషన్ నుండి ఇతర గ్రామాలకు అధికారికంగా పవర్ సప్లై చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి తోమాలపల్లి గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్ రామాపురం సర్పంచ్ మహేశ్వరమ్మ సిద్ధంశెట్టి శివరాజు గారు ఉపసర్పంచులు గుడిసె రాంబాబు కొండలయ్య వార్డు మెంబర్లు గుడిసె లక్ష్మి ఉమేష్ గౌడ్ గుడిసె ఘట్టమ్మ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ మహదేవయ్య నాయకులు ఈశ్వర్ రెడ్డి సత్య రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి శేఖర్ రెడ్డి ఎలక్ట్రికల్ లైన్మెన్ కిట్టు గారు ఆపరేటర్లు ఆంజనేయులు ఎర్రన్న రైతులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పది సంవత్సరాల నాలుగు గ్రామాల ప్రజల కల అయినటువంటి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ప్రారంభానికి కృషిచేసి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది అలాగే పవర్ సప్లై కి కృషి చేసి ఈరోజు పవర్ సప్లై అందించిన ఎలక్ట్రికల్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి ని గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామ రైతులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బూతుల సంగ్రామం ఆపాలి

- ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**
గత మూడు రోజులుగా వినలేని ప్రసంగాలు, చూడలేని రాతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు. ప్రజలకు మీరు చేసే అభివృద్ధి మాత్రమే చెప్పండి చాలు అంటున్నారు. మీ మీ తిట్లను, బూతులను ప్రజలు గౌరవించరు. మీరు వనపర్తి జిల్లాలోని ఉన్నత స్థానంలో ఉన్నారు మీ గౌరవాన్ని ఎక్కడ తగ్గించుకోవద్దని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మనవి చేశారు. భూ యజమానులకు ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాలను కేటాయించి, ప్రజలకు న్యాయం చేయాలనికోరుకుంటున్నాము. నా వాదనలో ఏదైనా తప్పు ఉంటే మీరు నిరూపించగలరు.

# విద్యుత్తుకు అంతరాయం

- స్పందించిన కౌన్సిలర్



**టీ మీడియా ,ఫిబ్రవరి 26,పెబ్బేరు:**
పెబ్బేరు మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో వినాయక నగర్ కాలనీ నందు చెలిమిల్ల వెళ్లే మార్గంలో మసీద్ పరిసర ప్రాంతంలో దట్టమైన ముళ్లకంపలు చెట్లపొదలు కరెంటు స్తంభాలపై వాలి విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని స్థానికులు నాలుగో వార్డ్ నూతన కౌన్సిలర్ జమ్ములమ్మ దృష్టికితీసుకురాగా తక్షణమే తమ సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో దట్టమైన ముళ్ళ పొదలు కంప చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేసి విద్యుత్ తీగలకు అంతరాయం జరగకుండా పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ వార్డ్ ప్రజలతో మాట్లాడుతూ వార్డులో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కార మార్గం వైపు అడుగులేస్తామని వార్డ్ ప్రజలు ఎప్పుడైనా సంకోచం లేకుండా నన్ను కలవొచ్చని వార్డ్ ను అభివృద్ధి వైపు నడిపిస్తామని కౌన్సిలర్ జమ్ములమ్మ అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రఘడ్ కోటను పరిశీలించిన ఎండోమెంట్ డిఈ



**టీ మీడియా, ఫిబ్రవరి 26, ఆత్మకూరు :**
మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు పశు సంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మత్స్యశాఖ క్రీడాలు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారంఅమరచింత మండల కేంద్రంలోని ప్రతిష్టాత్మక చంద్రఘాట్ కోట ఎండోమెంట్ డి ఈ పరిశీలించారు, చంద్రఘడ్ కోట అభివృద్ధి కోసం 25లక్షల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది, వాటిని సుందరీకరణ గురించి పరిశీలించిన టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ , అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ ,మండల నాయకులు జింక రవి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న చైర్మన్



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో**
వనపర్తి మున్సిపాలిటీ లోని ఆరో వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం వార్డు ఇంచార్జి నందిమళ్ళ చంద్రమౌళి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా మునిసిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్,కౌన్సిలర్ పీతంబర్ నాయక్ టీపిసిసి జనరల్ సెక్రటరీ నందిమళ్ళ యాదయ్య, గోకం బాలరాజు, రంగం వంశీ, నవీన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున ఎమ్మెల్యే పంపిన అడ పడుచు చీర సారె చైర్మన్ అందజేశారు.

# రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మంత్రి



**టీ మీడియా ,ఫిబ్రవరి 27, ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టం సాధన కోసం న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కు మంత్రి వాకిటి శ్రీహరి హాజరై వారికి సంఘీభావశీ తెలిపారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీనిచ్చారు.

# కన్నుల పండువగా పుట్టింటి సారె



**టీ మీడియా, ఫిబ్రవరి 26, వనపర్తి బ్యూరో :**
ఆడ పడుచులకు పుట్టింటి గౌరవం అందించడం మన సంప్రదాయమని, అది వారి ముఖాల్లో ఆనందాన్ని నింపుతుందని వనపర్తి 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం అన్నారు. గురువారం వనపర్తి పట్టణం 13వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు 'పుట్టింటి సారె' పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పరశురాం మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గర్భిణీలకు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలి.?క్యాల్షియం, ఐరన్ వంటి అత్యవసర మందులను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. తల్లి, బిడ్డల ఆరోగ్య విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. వార్డుకు చెందిన పదిమంది ఆడపడుచులకు కౌన్సిలర్ పరశురాం స్వయంగా పుట్టింటి సారెను అందజేసి వారిని ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ కలయికతో అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ సతీమణి సరిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం సతీమణి, ప్రవీణ్, సాగర్, విక్కి, బన్నీలతో పాటు అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్లు, ఆయమ్మలు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యలుపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

- మంత్రి డా.వాకిటి శ్రీహరి




**టీ మీడియా ,ఫిబ్రవరి 26, ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికంగా పరిష్కరించేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖల మంత్రి డా. వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో కొత్తగా ఎంపికైన వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్య, మంచినీటి సమస్య, పారిశుధ్యం సమస్యలు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపాలిటీలో సాయంత్రం 6.00 గంటలకు వీధి దీపాలు వెలగాలని, ఉదయం 6 గంటలకు ఆఫ్ కావాలని సూచించారు. మధ్యాహ్నం సమయంలో వీధి దీపాలు వెలగడం, రాత్రి వీధి దీపాలు వెలగకపోవడం వంటి సమస్యలు లేకుండా చూడాలని అందుకు అవసరమైన విద్యుత్ సామాగ్రి అడిగితే వెంటనే మంజూరు చేయిస్తానని అన్నారు. లో ఓల్టేజ్ ఇబ్బంది ఎక్కడ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఒక్కో వార్డు ఆఫీసర్ ను వార్డులో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. తాగు నీరు సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతివారం వార్డు ఆఫీసర్లు, కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీలు అన్ని కాలనీలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వీడాలని, దోమల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని,ఆత్మకూరులో ఇప్పటికే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని పూర్తి అయితే మరో 152 ఇళ్లు మంజూరు చేస్తానని,అధికారులు అంకితభావంతో పనిచేయాలని, అధికారులకు తమ పనిమీద పట్టు లేకుంటే మాత్రం చర్యలు తప్పవని అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శశిధర్, కొత్తగా ఎంపికైన మున్సిపల్ కౌన్సిలర్లు, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ బదిలీ

## పండగ వాతావరణం నెలకొంది

**టీ మీడియా, ఫిబ్రవరి 26, మానుకోట:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను ప్రభుత్వం బదిలీ చేయడంతో మానుకోట (మహబూబాబాద్) జిల్లాలో పండగ వాతావరణం నెలకొంది. గత కొంతకాలంగా కలెక్టర్ పనితీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న గిరిజన ప్రజా సంఘాలు, ఈ బదిలీ వార్త తెలియగానే రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గత రెండు సంవత్సరాలుగా కలెక్టర్‌గా పనిచేసిన అద్వైత్ కుమార్, జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని గిరిజన నాయకులు ఆరోపించారు. ఒక గిరిజన జిల్లాగా ఉన్న మహబూబాబాద్‌ను ఆయన తన నిర్ణయాలతో పదేళ్ల పాటు వెనక్కి నెట్టేశారని వారు విమర్శించారు. రైతుల భూ సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకాల జాప్యం వంటి కీలక అంశాలను ఆయన గాలికి వదిలేశారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్‌కు వచ్చే ప్రత్యేక నిధులను పేద వర్గాల ప్రజల సంక్షేమం కోసం లేదా అభివృద్ధి పనుల కోసం వినియోగించలేదని బాధితులు పేర్కొన్నారు.

ప్రజలకు మేలు చేయాల్సిన నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపించేశారని, ఇది జిల్లా ప్రజలకు చేసిన ద్రోహమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా , వైద్య రంగాల్లో నెలకొన్న కనీస సమస్యలను కూడా ఆయన పరిష్కరించలేకపోయారని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రులను కూడా కలెక్టర్ లెక్కచేయలేదని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గిరిజన సంఘాలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఆయనను బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన జిల్లా ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా సమస్యలను అర్థం చేసుకుని కొత్త కలెక్టర్ రావాలని వారు కోరుకుంటున్నారు.

# కళ్యాణ మండపం ప్రారంభానికి విచ్చేసిన మంత్రి

**టీ మీడియా ,ఫిబ్రవరి 26 ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కర్నూలు జిల్లా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, ఆర్యవైశ్య సంఘ మహిళా అధ్యక్షురాలు కల్వ సుజాత ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మంత్రి శ్రీహరి ఆత్మకూరుకు వచ్చిన మార్గంలో చెరువు కట్ట నీటిలో గల పరమేశ్వర స్వామి దేవాలయానికి తీగల వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేశారని ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి విచ్చేసిన మంత్రికి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండప అధ్యక్షులు రైస్ మిల్ రమేష్ శెట్టి పుష్పగుచ్చము శాలువాతో సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కౌకుంట్ల బాలేశ్వర దంపతులు ఆర్యవైశ్య నాయకులు యాదగిరి శెట్టి దంపతులు మంత్రికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య కుటుంబాలు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఇతర గ్రామాల ఆర్యవైశ్య నాయకులు ఆత్మకూరు మున్సిపాలిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాణి హై స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**టీ మీడియా ,ఫిబ్రవరి 26 ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయ వృత్తిలో పాత్రలను పోషించారు.పదవ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ వంతు పాత్రను పోషించారు.జిల్లా కలెక్టర్ గా పూజిత,జిల్లా విద్యాధికారిగా రవీందర్ , మండల విద్యాధికారిగా శ్రీకాంత్ , ప్రిన్సిపాల్ గా సాత్విక్, శ్రీ నిత్య, వైస్ ప్రిన్సిపల్ గా టి.శృతి, కరస్పాండెంట్ గా రామ్ స్వరూప్ గౌడ్,ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థిని, విద్యార్థులు వ్యవహరించి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి,వారి అనుభవాలను పంచుకున్నారు. వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సహకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టీ.జె విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ గంగాధర్, లతా మేడమ్ ఉపాధ్యాయులు, నేడు ఒకరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థులు మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకువెళ్లటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు పాత్రను పోషించుటకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడం,వారిని క్రమశిక్షణ గల వ్యక్తులుగా మార్చడంలో ఉపాధ్యాయుని పాత్ర ముఖ్యమైనది అని వారు తెలియచేశారు.




# కళాశాల ఆవరణలో స్కూల్ కోసం స్థలం కేటాయించవద్దు

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కలసి వినతిపత్రం

**టీ మీడియా, వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26:** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డినీ మెడికల్ కళాశాల విద్యార్థులు కలసి తమ కళాశాలకు భవిష్యత్తు తరాలకు వైద్య సహాయ, వసతుల కోసం 51ఎకరాల స్థలం కేటాయించి భావితరాల భవిష్యత్తుకు పునాది వేసినారని అన్నారు. ప్రభుత్వం ఇటీవల మా కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని 8ఎకరాల స్థలం కేటాయించి నిర్మాణాలు ప్రారంభించడం జరిగింది.ఇట్టి ఆవరణలో ఇతర నిర్మాణాలు చేపడితే మా కళాశాలకు సంబంధించిన అన్ని వసతులకు అంతరాయం కలిగి మా విద్యార్థులకు, సిబ్బందికి ఇబ్బంది అవుతుంది అని విజ్ఞప్తి చేశారు.స్పందించిన మాజీ మంత్రి వెంటనే కలెక్టర్ కి ఫోన్ ద్వారా సమస్యను వివరించి విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని అనాడు 51ఎకరాల స్థలం మెడికల్ కళాశాల కోసం కేటాయించడం జరిగిందని కళాశాల ఆవరణలో ఇతర నిర్మాణాలు చేపట్టడం ద్వారా మెడికల్ కళాశాల ప్రమాణాలు పెంచడానికి అడ్డంకి అవుతుందని వెంటనే యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి వేరే స్థలములో కేటాయించి విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో నందిమల్ల.అశోక్,హేమంత్ ముదిరాజ్ ,నీలస్వామి, మహేశ్వర్ రెడ్డి, స్టార్.రహీమ్, వెంకట్ సాగర్, చిట్యాల. రాము,మంద.రాము తదితరులు ఉన్నారు.




# గుడుంబా స్థావరాలపై దాడులు

- నిర్మూలనకు చర్యలు



**టీ మీడియా ,ఫిబ్రవరి 26,బెల్లంపల్లి:** రామగుండం పోలీస్ కమీషనరేట్, మంచిర్యాల జోన్ పరిధిలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది కలిపి 40 మంది కలిసి బుయ్యారం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 20 గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి దాడులు నిర్వహించి, సుమారు 5,000 లీటర్ల పులియబెట్టిన బెల్లం మిశ్రమం (గుడుంబా పానకం)ను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా సీఐ కృష్ణ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ... అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలు చట్ట విరుద్ధమన్నారు. గుడుంబా తయారీలో ఎవరైనా పాల్గొంటే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ,ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, చెన్నూరు ఎక్సైజ్ సిఐ హరి, మంచిర్యాల డీటీఫ్ సీఐ సమ్మయ్య, చెన్నూరు ఎక్సైజ్ ఎస్సై రమణ, బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్సై శారద, సిబ్బంది పాల్గొన్నారు.



# షాపింగ్ మాల్ లో భారీ అగ్నిప్రమాదం..

- మాల్ లో చిక్కుకున్న సిబ్బంది, కస్టమర్లు

**టి మీడియా, ఫిబ్రవరి 26,హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గురువారంజూబ్లీహిల్స్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న మంగళ గౌరి షాపింగ్ మాల్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్ లోపల చెలరేగిన మంటలు బయటికి వ్యాపించి సెట్టింగ్ కు అంటుకొని భవనం మొత్తం మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే భవనం మొత్తం బుగ్గయ్యింది. ప్రమాదంలో సమయంలో మాల్ లె కొందరు సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనస్థలానికి చేరుకొని మంటలార్పుతున్నారు. పక్క భవనాలకు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తపడ్డారు. మాల్ లో చిక్కుకున్న సిబ్బందిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# కుమ్మెరలో రాజకీయ కుట్రలను తరిమికొట్టాలి

- పసి పాపను చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి




**టీ మీడియా, వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26:** కుమ్మెర గ్రామంలో జరిగిన పసిపాప హత్య, కుల వివక్షను చూపుతూ అత్యంత వాసవికంగా, దుర్మార్గంగా వ్యవహరించిన దుండగులను రక్షించేందుకు చేస్తున్న రాజకీయ కుట్రలను మేధావులు ఉపాధ్యాయులు విద్యార్థి సంఘాల నాయకులు తిప్పికొట్టాలని లెఫ్ట్ బావజాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో జాతర సందర్భంగా జరిగిన చిన్నారి హత్య ఘటనకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల నుంచి రాజు చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం రాత్రి కొవ్వొత్తులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి ప్రసాద్ అధ్యక్షత వహించగా యుటిఎఫ్, టిపిటిఎస్, డిటిఎఫ్ ఎల్ ఎఫ్ ఎల్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడారు. విజ్ఞాన పరంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతున్న మన దేశంలోనూ నేటికీ కుల వివక్ష ప్రదర్శిస్తూ హత్యలకు పాల్పడుతున్న ఉన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొమ్మెర జాతర సందర్భంగా సొంత గ్రామంలో డబ్బులు కట్టి టికెట్లు కొని దైవదర్శనం చేసుకోవాల్సిన దుస్థితి ఎందుకని ప్రశ్నించిన పాపానికి ఒక కుటుంబ సభ్యులందరిపై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసిన గ్రామ పెత్తందారులను అత్యంత కఠినమైన శిక్షలు వేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి ఐదు రోజులు అవుతున్నా దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి జైల్లో పెట్టాల్సింది పోయి, వారిని రక్షించేందుకు రాజకీయాలు చేయడం, వారిని కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పార్టీలు, ప్రజలు సంఘటితం కావాలన్నారు. సమాజంలో సామాజిక రుక్మతులను రూపుమాపుతూ అందరికీ సమాన అవకాశాలు ప్రభుత్వాలు కల్పించాలని సూచించారు. ఘటన సందర్భంగా తన తమ్ముడిని కొట్టవద్దని, తన భర్తను వదిలిపెట్టాలని, తమకు రెండు నెలల పసికందు ఉందని భార్య బ్రతిమిలాడిన కనికరించని కర్కశులను ఎలా శిక్షించిన పాపం లేదని ఈ సందర్భంగా మండిపడ్డారు. అభం శుభం తెలియని రెండు నెలల పసికందుపట్ల కాళ్లతో తన్ని, విసిరి పడేసేలా ఎలా మనస్సొప్పిందని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు నరావృతం కాకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు, న్యాయవ్యవస్థలు సక్రమంగా పనిచేసే సమాజానికి మంచి మెసేజ్ లు ఇవ్వాలని కోరారు. రాజకీయ రంగు పుల్లని దోషులను రక్షించాలని చూస్తే ఉద్యమాలు ఉధృతం చేయడంతో పాటు సమాజం వెలేసే పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు. ఈ సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించాలని మూక చట్టాలను విడనాడాలని అందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరు ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, డి టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీను, జిల్లా కార్యదర్శి శివారెడ్డి, టీ పి టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటరాం, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ రంగస్వామి, గాయకుడు, ఉపాధ్యాయుడు రాజారామ్ ప్రకాష్, దాదాపు 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

- ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు



**టీ మీడియా, ఫిబ్రవరి 26, హైదరాబాద్:** నగరంలో అగ్నిప్రమాదాలు జరగడం, కొన్ని సార్లు ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, మరికొన్నిసార్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడటం కొత్తేమీ కాదు. జనవరి నెలలో నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన ఐదుగురు మృతి చెందారు. ఈ విషాధ ఘటన మరువక ముందే ఫిబ్రవరి 20న అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా జూబ్లీహిల్స్?లోని ఓ వస్త్రదుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.

**ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు**

జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని ఓ వస్త్రదుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం కలకలం సృష్టించింది. చెక్‌పోస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణం వెలపల అంటుకున్న మంటలు క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. భవనానికి ముందు భాగంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్?తో చేసిన దేవాలయ నమూనా పూర్తిగా దగ్ధమైంది. గత కొంత కాలంగా స్టోర్ మూసి వేసి లోపల ఆధునీకరణ పనులు చేస్తున్నారు. వారం రోజులుగా నలుగురు అక్కడ పని చేస్తున్నారు. వారంతా మంటలు గమనించి అతి కష్టంమీద బయటకు వచ్చారు.

**వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం**

మొదటి అంతస్తు నుంచి వ్యాపించిన మంటలు నాల్గో అంతస్తు వరకూ వ్యాపించడం గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందిచారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఘటనాస్థలంలో డీఆర్ఎఫ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం చేరుకుని ఫైర్ సిబ్బందికి ఆటంకం కలగకుండా చూశారు.

**చనిపోతామని భయమేసింది**

వారం రోజులుగా లోపల వెల్డింగ్ సహా ఇతర పనులు చేస్తున్న నలుగురు పనివాళ్లు ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మొదటి అంతస్తులో పని చేస్తుండగా తొలుత మంటలు కింద అంటుకోగా, క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. మంటలు చూసి వెంటనే అక్కడి నుంచి పై అంతస్తులకు వెళ్లారు. పొగలు దట్టంగా ఉండటంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. చివరకు మొదటి అంతస్తులో భవన అద్దాలను పగలకొట్టి బయటపడ్డారు. మంటలు వచ్చిన వెంటనే తమతో పాటు ఉన్న ఓనర్ బయటకు వెళ్లిపోయాడని, తమను అప్రమత్తం చేసి ఉంటే ఇంకా ముందే బయటకు వచ్చేవాళ్లమని పని వాళ్లు చెబుతున్నారు. ఓ దశలో శ్వాస ఆడక చనిపోతామని భయమేసిందని వెల్లడించారు. మరోవైపు ఘటనాస్థలాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పరిశీలించారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**దర్యాప్తులో తెలుస్తుంది**

11.20 ఫైర్ కాల్ వచ్చిందని, మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పివేశామని ఘటనపై దర్యాప్తు చేస్తామని సికింద్రాబాద్ అగ్నిమాపక అధికారి శ్రీరాజు తెలిపారు. భవనానికి అగ్నిమాపక శాఖ అనుమతులు ఉన్నాయో లేదో అని దర్యాప్తులో తెలుస్తుందని అన్నారు. మంటలను ఆర్పేందుకు సుమారు 30మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారని అయన వెల్లడించారు.

# తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు

- ఆధిపత్యాన్ని స్వీకరించరు
- సీఎం రేవంత్ రెడ్డి




**టి మీడియా, ఫిబ్రవరి 26, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్?లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్--1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్--1, 171 మంది గ్రూప్--2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు.

## టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం

స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి దివంగత రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణరావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్-1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందించామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్?ను ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు.

## న్యాయస్థానాల్లో లిటిగేషన్ పెట్టారు

బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలా ముఖ్యమన్నారు.

## ఇదొక ఎమోషన్

మెకానికల్?గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్?-1 అధికారులు ఐఏఎస్‌లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఎఎస్ ఐపీఎస్?లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

## మరో ఆరు నెలల్లో హైదరాబాద్‌కు హార్వర్డ్

ముందుగా నిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే తన ఆలోచన విఫలం అయినట్లుగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీని రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హార్వర్డ్ యూనివర్సిటిలో స్టూడెంట్‌గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్‌ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీహెచ్?ఆర్డీకీ రాబోతుందన్నారు. హార్వర్డ్?ను హైదరాబాద్?కు తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

# రాష్ట్రంలో 45 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

- పలు కీలక శాఖల్లో మార్పులు

**టి మీడియా, ఫిబ్రవరి 26, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్?ల బదిలీలు జరిగాయి. ఈ మేరకు మొత్తం 45 మంది అధికారులను ట్రాన్స్?ఫర్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులను జారీ చేశారు. జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీగా రాహుల్? బొజ్జాను నియమించారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీ రాజ్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్? కుమార్ నియమితులయ్యారు. ఆర్థిక, ప్రణాళిక విభాగం సెక్రటరీగా గౌరవ్? ఉప్పల్?కు బాధ్యతలను అప్పగించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్? చీఫ్? సెక్రటరీగా దానకిశోర్?ను నియమించారు.

## పలువురు అధికారులకు స్థాన చలనం

ప్రజావాణి స్టేట్? నోడల్ ఆఫీసర్?గా డి.దివ్య నియమితులయ్యారు. దేవాదాయ శాఖ కమిషనర్?గా ఎం.హనుమంతరావుకు బాధ్యతలు అప్పగించారు. కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్?గా పమేలా సత్పతి నియమితులయ్యారు. జనగామ జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా బదిలీ అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని ప్రభుత్వం నియమించింది.

## ఐఏఎస్ అధికారుల బదిలీలు

పంచాయతీరాజ్‌స్పెషల్‌చీఫ్‌సెక్రటరీగాసంజయ్‌కుమార్,విపత్తునిర్వహ ణ,రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిశోర్,జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ, బీసీగా రాహుల్ బొజ్జాకు బాధ్యతలు,బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా రాహుల్ బొజ్జాకు అదనపు బాధ్యతలు,ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్,ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా డి.దివ్యకుబాధ్యతలు,దేవాదాయశాఖకమిషనర్‌గా ఎం.హనుమంతరావు,కార్మికశాఖ స్పెషల్ కమిషనర్‌గా పమేలా సత్పతి,జనగామ జిల్లా కలెక్టర్‌గా సందీప్‌కుమార్ ఝా బదిలీ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా అనురాగ్ జయంతి,వీరితో పాటు మరికొంతమందిని కూడా ప్రభుత్వం బదిలీ చేసింది.